# ఖ స

అది తాలూకాఫీసు. అప్పుడే ఆఫీసు స్టాఫ్‌వచ్చి ఎవరిసీట్లలో వాళ్ళు కూర్చొంటున్నారు.

"ఎక్కడోయి మన ఆస్థాన తబలిస్టు? పదవుతున్నా ఇంకా రాలేదు." అడిగాడు అసైనుమెంటు డిప్యూటీ తహశీల్దారు మూర్తి.

"వస్తుండాలి సార్! ఇంకా అరగంట ఉందిగదా ఆఫీసు టైమ్‌కి" జవాబిచ్చాడు సివిల్ సప్లయిస్ క్లర్క్ మురళి

"ఆఁ....మనం రూల్సు ప్రకారం చేస్తే పనులు అవుతాయా! రోజూ తొమ్మిదింటికే వచ్చేస్తున్నాంగా" ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు హరినాధ్ అందుకొన్నాడు.

"ఆఫీసు సంగతి మీ కెవ్వరికీ తెలియదోయ్! వాడు వంతు ప్రకారం ఈ రోజు రెండవ ప్రియురాలితో కులుకుతూంటాడు. ఆయన ఎట్లయినా ముగ్గురు భార్యల ముద్దుల మొగుడు కదా! ఆ అదృష్టం అందరికీ వస్తుందా" మూర్తి ఫక్కున నవ్వాడు అతని మాటలకు హాల్లోని స్టాఫంతా ఘొల్లున నవ్వారు.

నవ్వుతూ తలెత్తి చూసిన మూర్తి స్టన్ అయ్యాడు.

ఎదురుగా గిరకల పైకి శరీరానికి అతుక్కు పోయిన పాంటు, భుజాలమీది చినిగిపోతే రఫ్ చేసిన కాటన్ చొక్కా, నెత్తిమీద చెరిగిన జుట్టు, పీక్కుపోయిన ముఖాన ఎదిగిన గడ్డం, దీక్షతో చూసే కళ్ళు వేరే విషయాన్నాలోచించే తీరిక లేనట్లున్నాయి. అతనే తాలూకాఫీసు టైపిస్టు రంగారావు.

కొద్దిసేపు స్టన్ అయిన మూర్తి ఏ మాత్రమూ కంగారు పడకుండా "ఏమిటోయ్ రంగారావ్! అలా నిలబడిపోయావ్?" అన్నాడు నవ్వుతూనే

"మిస్టర్ మూర్తీ! మూ బెస్ట్ విత్ డ్రా యువర్ వర్డ్స్! ఎందుకు నన్నిలా అవమానిస్తావు" శాంతంగా అన్నాడు రంగారావు. అవమానం జరిగాక గౌరవించవలసిన అవసరం లేదు.

అతని శాంతం చూసేసరికి మూర్తికి ధైర్యం చిక్కింది.

"అవునోయ్! నే నన్నదానిలో తప్పేముంది. ముగ్గురు ప్రియురాళ్ళ మధ్య మురిసే అందగాడు మా రంగారావు" అన్నాను."

"అదే! అదే వద్దంటున్నాను. నోటికొచ్చినట్లల్లా అని, నన్నే కాక నన్ను నమ్ముకొన్న స్త్రీలనుకూడా అవమానిస్తున్నావు."

"అయితే వాళ్ళు నీ భార్యలు కారా?"

"నీకు తెలుసుగా! నా పెళ్ళి రిజిష్ట్రారు ఆఫీసులో ఎవరితో అయిందో."

"ఔను! నేనూ వచ్చాను. ఆనాటినుంచీ చిన్ననాటి స్నేహితుడివైన నీ ఇంటికి రావడం మానేశాను. ఎందుకు?"

"తెలుసు మీరు ఇచ్చే విలువ సంఘం కట్టుబాట్లకే గాని, సంఘంలోని జీవితాలకు కాదు."

"అది సరేనయ్యా! ఇప్పుడు రంగనాయకులపేట, బాలాజీనగర్లతో ఉన్న రెండు కాపురాల సంగతేమిటి? వాళ్ళని నువ్వు పోషించడం లేదా?"

"పోషిస్తున్నాను. కాని ఎందుకు పోషిస్తున్నానో మీకు చెప్పి, నీ ద్వారా వాళ్ళ పరువు పోగొట్టదలచుకోలేదు."

మూర్తి కళ్ళు చెమ్మగిల్లినాయి. "తప్పక తీసుకొస్తాను సార్! క్షమించమని చెప్పి మరీ తీసుకు వస్తాను. వాడు చిన్ననాటి నుండీ నా స్నేహితుడు సార్! ఏదో తమాషాకు అన్న విషయం వాడు సీరియస్‌గా తీసుకోవడం, నేను ఆ బలహీనమయిన క్షణాల్లో ఆవేశపడటం జరిగింది. దీనికంతకూ కారణం నేనే. రేపే వెళ్ళి తీసుకొస్తాను" మనస్ఫూర్తిగా బాధ పడుతూ అన్నాడు మూర్తి.

నేను వెళ్ళను. నాకు తెలియదు అని మొరాయిస్తాడేమోననుకున్న తహశీల్దారు మూర్తి జవాబుకు తేలిగ్గా గాలి పీల్చుకున్నాడు. హెడ్ క్లర్క్ సంతోష సూచకంగా చిన్నగా నవ్వాడు.

* * * *

మరురోజు ఉదయం పది గంటల సమయంలో హాయిగా వూపిరి పీల్చుకొంది. తన మామూలు ఫక్కీలో మృదు మధురమైన సంగీతాన్ని వినిపిస్తున్నాడు టైపు మిషను మీద రంగారావు. ఎన్నో కాగితాలు టైపు రోలర్ మీద గిర్రున తిరిగి వెళ్ళిపోతున్నాయి అమిత వేగంతో. ఒకవేపు మనిషి ఎత్తున పెరిగిపోయిన ఫైళ్ళను ఏ మాత్రమూ లెక్క చేయడం లేదతను. అలా ఫైలు అందుకోవడం, ఇలా మిషనులోకి వెళ్ళిన కాగితం అలా టైపయి ఫైళ్ళోకి వెళ్ళి ప్రక్కన పడిపోవటం క్షణాలమీద జరుగుతూ వుంది. నిమిషాల మీద కాగితాలు కరిగిపోతున్నాయి. అతను ఏమాత్రమూ ఆయాసపడడంలేదు. ద్విగుణీకృత వుత్సాహంతో ముందుకు...మరీ ముందుకు సాగిపోతున్నారు. టైపిస్టు డ్యూటీలో చేరినట్టు అప్పుడే కలెక్టరుకు టెలిగ్రామిచ్చాడు హెడ్ క్లర్కు, తను కాగితాలు ఎప్పుడు చేతికి వస్తాయా అని ఎదురుచూస్తున్న పార్టీలు టైపిస్టును ఆరాధ్యదైవంగా చూస్తున్నారు. ఏది ఏమయినా ఈ లోకంలో ఎవరి విలువ వారికి వుంటుందనేది మాత్రం యదార్థం. *